W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

14-5-2025





## గంజాయి మత్తులో ఖమ్మం

- కళాశాలల గేట్లను తాకిన గంజాయి మాఫియా
- బిర్యానీ అడ్డలే రవాణాకు మార్గాలు
- ప్రైవేట్ సైన్యం తో అడుగడుగున నిఘా
- మహిళలతో గుట్టుగా మండీలకు సరఫరా
- గిరిజన గూడెల్లలో గంజాయి గులాబీలు



03



## వైద్యం... అదోక ప్రైవేటు రాజ్యం

### నిబంధనలన్నీ బేఖాతరు?

- యదేచ్ఛగా పరిమితికి మించి ఆపరేషన్లు
- కానరాని పార్కింగ్ ప్లేస్.. జాడ లేని రెన్యువల్స్
- పట్టించుకోని ఫైర్ సేఫ్టీ..
- పత్తాలేని పొల్యూషన్ బోర్డ్
- తప్పుని తప్పు అని అంటే తప్పుడు పిటిషన్లు

08



వివరాలు మెయిన్‌లో...

## లంచాల్లో జీ-వన్

### 70లక్షలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు

- ఐఆర్ఎస్ అధికారికి రాజకీయ వ్యామోహం
- లంచాలమేతలో నెంబర్ వన్‌గా జీవన్ లాల్‌కు పేరు
- వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కుమారుడు జీవన్ లాల్
- అక్రమార్జనలో.. బెదిరింపుల్లో జీ-వన్




# పోలీసుల అదుపులో ఆ నలుగురు

## ఫోర్జరీ కేసులో విచారణ చేస్తున్న కరీంనగర్ పోలీసు

### ముష్టిబండ గ్రామంలో కలకలం రేపుతున్న చర్చలు ■ మహా కథనంతో దళారీలు బెంబేలు

ఖమ్మం, మహా

పట్టా పాస్ బుక్ లను ఫోర్జరీ సంతకాల తో సృష్టించి ,ఏకంగా బ్యాంకులనే మోసం చేసిన కేసులో ఆ నలుగురు వ్యక్తులను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. దాదాపుగా గత 9 సంవత్సరాల క్రితం సంచలనం గావించిన నకిలీ పట్టా పాస్ పుస్తకాల ఫోర్జరీ కేసును మళ్ళీ విచారణ చేపట్టారు. ఈ విషయంలో ప్రధానంగా భాద్యులైన నిందితులు మందలపల్లి ,ముష్టిబండ , వెంకటాద్రి గూడెం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే విషయమై మంగళవారం మండలంలోని ముష్టిబండ గ్రామంలో ప్రధాన చర్చలు జరుగుతున్నాయి. పదిమంది రైతులు ఒకచోట గుమిగూడితే ఇదే విషయాన్ని చర్చించుకుంటున్నారు.

07

### మహా కథనంతో బెంబేలు

మండలంలో గత 5 రోజుల క్రితం జరిగిన ఘటన పై 'మహా దినపత్రికలో "తెరపైకి నకిలీ పాస్ బుక్ ల ఫోర్జరీ " పేరుతో మంగళవారం కథనం వెలువడటంతో దళారీలు ఒక్కసారిగా కంగుతిన్నారు. కథనం చదివిన వెంటనే స్తానికంగా ఉన్న దళారీ పెద్దలు కొందరు పోలీసులను అడిగి ,కథనం వాస్తవమేనా...? కాదా...? అంటూ ఒకటికి పది సార్లు ఆరా తీశారు. అంతేగాక మరికొందరైతే ఏకంగా పత్రికా మిత్రులను ఉపయోగించి 'కథనం ఏ ఆధారాలతో వ్రాసారో తెలుసు కోండి అంటూ....' తెలుసుకునేదానికోసం ఆరాటపడ్డారు. కథనం వాస్తవమని తేలడంతో ఏం చేయాలో తెలియక ఉరుకులు పరుగులు తీయడం దళారీ ల వంతుగా అయ్యింది.



# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం, సోషల్ 436, ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు, 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని, ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. గత సంవత్సరం 34 పాఠశాలల్లో ఉన్న 3 నెలల సమయంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని ఐవిపి ప్యానల్స్ అందుబాటులో ఉన్న 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి కుమార్, ఎంఐఎస్ రామకృష్ణ, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి, ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**ఖమ్మం సిటీ, మహా:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో ఆటోమోటరు రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ మీయా డిమాండ్ చేయడం జరిగింది. మంగళవారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం టి యు సి ఐ జిల్లా కార్యాలయంలో అన్ని ఆటో మోటార్ కార్మిక ఐక్య కార్యాచరణ సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశంలో ఎస్కే లాల్ మియా పాల్గొని మాట్లాడుతూ కార్మిక రంగానికి నష్టంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఓలా ఓవర్ రాపిడో పోర్టర్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహారా యఫ్ ను వెంటనే అమలు చేయాలని దానిలో పోర్టర్ (గూడ్స్ రవాణా) కూడా కల్పించాలని కార్మికులకు ఉపయోగపడే విధంగా మోటార్ వాహన చట్టం 2019 సవరించి కార్మికులకు ఉపయోగపడే విధంగా చట్టాలను తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు మోక్షం



**ఖమ్మం, మహా:** జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ ఎదుట ఇరుకు రోడ్డు, దాని వెంట దుకాణాలతో రద్దీ ఏర్పడి రైల్వే ప్రయాణికులు, ప్రజ లు, వాహనదారులు ఇబ్బం ది పడుతున్న సమస్యకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. పరిష్కారం లభించబోతోంది. ఇటీవల కాలంలో.. రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను ఎంపీ రఘురాం రెడ్డి రెండుసార్లు పరిశీలించిన సందర్భాల్లో.. రోడ్డు విస్తరణ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఆ తర్వాత రైల్వే జీఎంను కలిసి ప్రాధాన్యతను వివరించగా.. ఆమోదం లభించింది. ఈ క్రమంలో మంగళవారం పలువురు చిరు వ్యాపారులతో కలిసి..మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఎంపీ కలిశారు. దుకాణాలు నిర్వహించే వారికి.. రోడ్డు విస్తరణ తర్వాత ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని సూచించగా.. అందుకు కమిషనర్ అంగీకరించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో.. గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించబోతోంది. తమ జీవనోపాధి దెబ్బ తినకుండా.. ప్రత్యామ్నాయం చూపారని పేర్కొంటూ అక్కడి చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న బంధం

**బోనకల్. మహా:** ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రాపల్లి, బ్రాహ్మణపల్లి, కలకోట తదితర గ్రామాలలో నడుస్తున్న జాతీయ ఉపాధి హామీ పనులను మంగళవారం బోనకల్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బంధం శ్రీనివాసరావు పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేసేటప్పుడు కూలీలకు ప్రభుత్వం కల్పించవలసిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా బంధం మాట్లాడుతూ సిపిఎం పార్టీ కృషి ఫలితంగా జాతీయ ఉపాధి హామీ పథకం వచ్చినదని దీనిని ఇప్పటి ప్రభుత్వం నీరుగార్చాలని చూస్తున్నదని అందులో భాగంగానే ఈ సంవత్సరం బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించకుండా 86000 మాత్రమే కేటాయించిందని, పని ప్రదేశాలలో కూలీలకు టెంటు ఏర్పాటు చేయాలని, మంచినీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని ఇటువంటి కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన వారు పెడచెవిన పెడుతున్నారని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం విడకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమినేని పురుషోత్తం, ఉప్పర శ్రీను, నల్లమల నరసింహారావు, కొండ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు




## 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన



**మధిర, మహా:** వ్యవసాయ పరిశోధనా స్థానం మధిర వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమం మాటూరు రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి భరత్ శాస్త్రవేత్త అగ్రనమీ మాట్లాడుతూ ప్రధాన పంట ముందు పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగు, జనుము, పిల్లి పెసలు, బొబ్బర, మినుము పంటను వేసుకోవడం ద్వారా యూరియా వినియోగాన్ని తగ్గించుకోవడంతో సాగు ఖర్చు తగ్గించుకుని నేలతల్లి ఆరోగ్యానికి కాపాడుకోవచ్చు అన్నారు. నేలలో సేంద్రియ కర్బనం పెంచడానికి పంటదార్థాలను కలియ దున్నడం, జంతు సంబంధ వ్యర్థాలు వృక్ష సంబంధ వ్యర్థాలు వేసుకుని అదేవిధంగా వరి– వరి పంట వేయకుండా వానాకాలంలో వరి పంట వేసుకొని యాసంగి పంటగా అపర పంటలైన పెసర,మినుము బొబ్బర, కందులు, నూనె గింజల పంటలైన వేరుశనగ, పొద్దు తిరుగుడు, నువ్వులు లాంటి పంటలను వేసుకోవడం ద్వారా ఎరువుల వినియోగం, నీటి వినియోగంతో పాటు నేల ఆరోగ్యం , వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ మాట్లాడుతూ విత్తన కొనుగోలు చేసే రసీదుల్ని భద్రపరచుకోవడం ద్వారా రైతులు కష్ట కాలంలో నష్టపరిహారాన్ని పొందడానికి సహాయపడుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాల గురించి వివరించారు. హార్టికల్చర్ ఆఫీసర్ విష్ణు మాట్లాడుతూ కూరగాయ పంటలు పండ్లతోటలు సాగు చేసే రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వేణు గురుమూర్తి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ , రైతులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
14-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# గంజాయి మత్తులో ఖమ్మం



## కళాశాలల గేట్లను తాకిన గంజాయి మాఫియా

- బిర్యానీ అడ్డలే రవాణాకు మార్గాలు... ప్రైవేట్ సైన్యం తో అడుగడుగున నిఘా
- మహిళలతో గుట్టుగా మండీలకు సరఫరా ... గిరిజన గూడెళ్లలో గంజాయి గులాబీలు

**ఖమ్మం - మహా:** ఒకప్పుడు పచ్చని పంటలు పండే ఖమ్మం గిరిజన ప్రాంతాలు... ఇప్పుడు మాత్రం మత్తు మొక్కలకు తలవంచుతున్న భూములుగా మారిపోయాయి. హర్షదాయకమైన హరిద్రానివాసాల మధ్య గంజాయి మత్తు వాసన కమ్ముకుంటోంది. విద్యార్థుల జీవితాల్లో ఆశలను నింపాల్సిన కళాశాలల గేట్లు... ఇప్పుడు మత్తుకు మార్గం చూపే మెట్లుగా తయారవుతున్నాయి. రాత్రి మూగబోతేనే చీకటి రహస్యాలు వెలుగులోకి వస్తాయన్న మాటే. ఖమ్మం నగర వీధుల్లో సగం శతాబ్దంగా నిర్మితమైన అభివృద్ధి, త్యాగాలతో కూడిన ప్రజా ఉద్యమాల చరిత్రకు ఈ మధ్యకాలంలో మరో రూపం వచ్చి జతకూడింది %–% మత్తు మాఫియా రూపంలో. ఇది ఓ శత్రువుల్లేని యుద్ధం. గంజాయి వ్యసనంలో పడిన యువత శత్రువుల్లేని వీరసైన్యం. పట్టణ గోడల మధ్య దాచిన ఓ వ్యాధి ఇది. ఇది పట్టణానికి పట్టిన వ్యసనపు చెమ్మ. చెరుకట్ల మాదిరిగా ఎటు చూసినా గంజాయి వాసన. వలస వచ్చిన విద్యార్థుల శరీరాల్లో మత్తు మునిగిన నిద్రలు. ఖమ్మంలో విద్యార్థి సంక్షేమ కేంద్రాల దగ్గరే గంజాయి చెట్ల పొగలు. ఇది అభివృద్ధి కంటే ముందుగా దండయాత్ర చేస్తున్న మత్తు శక్తుల దృశ్యరూపం.

### విద్యార్థి గదుల్లో గంజాయి పొగలు

విద్యార్థుల జీవితాల్లో పాఠాలు, పరీక్షలు, ప్రాక్టికల్స్ ఉండాలి. కానీ ఖమ్మం కాలేజీల పరిసరాల్లో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం వేరే. గదుల్లో పుస్తకాలు కన్నా ఎక్కువగా దాచిన బాక్సులు %–% వాటిలో ఉండేది నోట్లు కాదు, మత్తు గుళికలు. గంజాయి పొగలు మాత్రమే కాదు, అది విద్యార్థి భావితరాన్ని పొగబెడుతున్న చీకటి మేఘం. ఇంటర్మీడియట్ చదువుతున్న కుర్రాడి చేతిలో ఓ పొగ సిగరెట్ కాదు, అది తల్లి ఆశలపై వేసిన కవాటం. డిగ్రీ చదువుతున్న యువతి ఎదురుగా నిలబడిన 'స్నేహితుడి' చేతిలో గంజాయి బదులు ప్రేమ పేరుతో చీకటి బహుమతి. ఇవి కేవలం మానవ సంబంధాలే కాదు మానసిక సంక్షోభాల జాలాలు. గంజాయి గుళికలలోనే రేపటి ఉన్మాదాలు పుట్టుకొస్తున్నాయంటే ఎంత భయంకరమైన పతన మార్గమో.

### గంజాయి చుట్టూ ఉన్న హెూటళ్ల రాజకీయం

స్థానికంగా ప్రజలు పెడుతున్న విమర్శలు అధికారుల చెవుల వరకూ రాకుండా వెళ్లిపోతున్నాయి. హెూటళ్ళు, టిఫిన్ సెంటర్లు, కిరాణ షాపులు ౦ ఇవి కేవలం వ్యాపార కేంద్రాలు కాదు. రాత్రివేళల్లో అక్కడ విక్రయాలు జరిగేది కేవలం ఫుడ్ ప్యాకెట్లే కాదు. ప్యాకెట్లు బయటకు వస్తున్నాయి బిర్యానీ బాక్సులా కానీ లోపల ఉన్నదేమిటో తెలుసుకోవాలంటే పోలీసుల కన్ను గట్టి ఉండాలి. కానీ అక్కడే చుట్టుపక్కల పోలీసు ఔట్‌పోస్టు ఉన్నా ౦ దాన్ని మాఫియా మౌనంగా గౌరవిస్తోంది. ఎందుకంటే మౌనం అనేది అవినీతి వెనుక ముద్రలేని ఒప్పందం.

### విద్యాసంస్థల ఎదుట గంజాయి అమ్మకం

ఓ కాలేజీ గేటు ముందు నిలబడితే, అక్కడ విద్యార్థుల చిరునవ్వులు కనిపించాలి. కానీ ఇప్పుడు గేట్ అద్దాలలో కనిపిస్తోంది %–% గంజాయి ప్యాకెట్ల పిండి. అక్కడే బైక్ మీద వచ్చిన ఓ వ్యక్తి %–% జేబులోని చిన్న ప్యాకెట్ ఇచ్చి, 200 రూపాయలు తీసుకొని వెళ్లిపోతున్నాడు. గేట్ ముందు దొరికిన మత్తు వ్యాపారం కేవలం విద్యార్థులను కాదు, వారి కుటుంబాలను కూల్చే నిశ్శబ్ద ఆయుధం. ఉపాధి కోసం వచ్చిన యువతకు అక్కడ ఉపన్యాసాలు కాక, మత్తు వ్యాపారం వినిపిస్తోంది. ఇది కేవలం కలవరపు విషయమే కాదు ఇది ప్రభుత్వ, విద్యా వ్యవస్థలపై నమ్మకాన్ని నాశనం చేసే దారుణం.

### ఉగ్రంగా విస్తరిస్తున్న గంజాయి మాఫియా

ఖమ్మం జిల్లా నగరానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి గంజాయి రవాణా కొనసాగుతోంది. నగరంలోని కీలక ప్రాంతాలు మత్తు వ్యసనాలకు కేంద్ర బిందువులుగా మారుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. గంజాయి విక్రయం ఏకంగా పోలీస్ స్టేషన్ల సమీప ప్రాంతాల్లోనూ నిర్మొహమాటంగా జరుగుతున్న సంఘటనలు ప్రజలలో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. దీనిపై అధికారులు ఎంతగా మౌనం పాటిస్తున్నారన్నదే ఇప్పుడు ముఖ్య ప్రశ్నగా మారింది. నగరంలోని గట్టయ్య సెంటర్, మమత హాస్పిటల్ రోడ్డు, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ ముస్తఫా నగర్, త్రీ టౌన్, లో యువకులు నేరుగా డబ్బు చెల్లించి గంజాయి కొనుగోలు చేస్తుండగా, ఫుట్‌పాత్ పక్కనే నిక్షేపించబడిన మత్తు ప్యాకెట్లను తీసుకుంటున్నారు. మత్తులో మారుతున్న మానవత్వం. గంజాయి తీసుకునే వ్యక్తుల్లో హింసాత్మక ప్రవర్తన పెరిగిపోతోంది. చిన్న మాటలకే గొడవలు, కుటుంబ కలహాలు, ప్రమాదకర దాడులు జరుగుతున్నాయి. ఇటీవల బోనకల్ ప్రాంతంలో ఓ యువకుడు మత్తులో తన కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. గంజాయి ప్రభావంతో మహిళలపై దాడులు, మారణహెూమాలు కూడా తారాస్థాయికి చేరాయి. మానవ సంబంధాలను విడదీసే స్థాయికి గంజాయి వ్యసనం దారితీస్తోంది. ఇది కేవలం ఒక మానసిక లేదా ఆరోగ్య సమస్య కాదని, సమాజం అంతటినీ దెబ్బతీసే ప్రమాదకర సామాజిక సంక్షోభమని భావించాలి.

### చొచ్చుకొస్తున్న మత్తు మాయాజాలం

ఇంటర్, ఇంజినీరింగ్ విద్యార్థులు గంజాయి వినియోగానికి బానిసలుగా మారుతున్నారు. ప్రభుత్వ కాలేజీల నుంచి కూడా ఆందోళనకర సమాచారం వెలుగులోకి వస్తోంది. పేరెంట్స్ తమ పిల్లలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని అధికారులు చెప్పినా, ఆచరణలో కనిపించట్లేదు. పాత బస్టాండ్, శాంతినగర్, టిడిపి సెంటర్ , గట్టయ్య సెంటర్, శ్రీనివాస్ నగర్, బహుళ నివాస ప్రాంతాల్లో గంజాయి వినియోగం విస్తరిస్తోంది. స్లమ్ ఏరియాలు మత్తు కేంద్రాలుగా మారుతున్నాయి.

### గంజాయి రవాణా మార్గాలు - 'పుష్ప' సినిమాకూ పాఠాలు!

ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి ఖమ్మానికి గంజాయి రవాణా మార్గాలు ఏర్పడినట్టు పోలీసులు గుర్తించినా, ఆ మాఫియాను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. కూరగాయల ట్రక్కుల్లో, కారు డిక్కీల్లో, రైళ్లలో %-% ఇలా పలు మార్గాల్లో గంజాయి రవాణా జరుగుతోంది. ఇదంతా చూస్తుంటే, పుష్ప సినిమాలో చూపిన స్మగ్లింగ్ రియాలిటీ కన్నా భయానకంగా ఉన్నట్టు అనిపిస్తోంది.

### పోలీసుల మౌన సంస్మరణ?

రాత్రివేళ నగరంలోని పలు హెూటళ్లలో మత్తు ఉల్లాసానికి వీధులు వేదికవుతున్నాయి. రెండు మూడు రోజులకు ఒకసారి పటిష్టంగా చర్యలు తీసుకున్నట్టు పత్రికల్లో హెడ్లైన్లు వస్తున్నా, ఆ తర్వాత తిరిగి మౌనం అలుముకుంటోంది. పోలీసు వ్యవస్థ మాఫియాకు ఎదురుగా నిలవాల్సిన సమయంలో, ఆ మాఫియాను గమనిస్తూ ఊరుకోడం చాలా ప్రమాదకరం.

# టేకులపల్లిలో డిప్యూటీ సీఎం

## ముత్యాలంపాడులో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలంలో ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తో కలిసి 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ విద్యుత్ ప్ర కేంద్రంతో పలు గ్రామాలలో విద్యుత్ ఫీడర్లలో భారం తగ్గనుంది పలు కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉండగా కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్, సింగరేణి సిఎండి చైర్మన్ బలరాం నాయక్, డిఆర్డిఏ విద్యా చందన ఇల్లందు సిఐ టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై ఏ రాజేందర్, గుండాల ఎస్సై రహూఫ్ కాంగ్రెస్ నాయకులు సురేందర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు



## 30 రోజులలోగా ఆధారాలతో సంప్రదించాలి



**ఖమ్మం, మహా:** చిత్రంలో చూపిస్తున్న పాప కావాలి అనుకుంటే తల్లితండ్రులు సంబంధిత ఆధారాలతో 30 రోజులలోగా సంప్రదించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచురించబడిన ఫోటోలోని 8 నెలల పాప జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం శిశు గృహ కేంద్రంలో ఉందని, పాపకు జన్మనిచ్చిన తల్లితండ్రులు సరైన సాక్ష్యాధారాలతో వార్త ప్రచురించిన 30 రోజులలోగా జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాలని తెలిపారు. పాప తల్లితండ్రులు 30 రోజుల లోపు సంప్రదించని పక్షంలో పాపని అనాధగా ప్రకటించి, ప్రభుత్వంచే నిర్దేశించిన నియమ, నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వడం జరుగుతుందని, దత్తతకు ఆసక్తి గలవారు https://cara.wcd.gov.inలో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పేర్కొన్నారు.

## భూ భారతితో సమస్యలు వేగంగా పరిష్కారం



**బోనకల్, మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల, రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రావినూతల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 122, రాపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 144 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కష్టాలు గుర్తించిన జననేత 'ఆళ్ల గురుప్రసాద రావు'



**భద్రాద్రి కొత్తగూడెం, మే 13 (మహా):** పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా అల్లా గురుప్రసాద రావు జననేతగా ఖ్యాతిపొందారని, అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు నేత ఆళ్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో లయర్స్ అసోయేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు, న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, మిరియాల రంగయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# ఏజెన్సీ అభివృద్ధిపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

## పార్కుల అభివృద్ధికి కీలక ఆదేశాలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టూరిజం అభివృద్ధి ఆధునికాంగులతో నూతన పార్కుల నిర్మాణానికి మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మంలోని వెలుగుమట్ల పార్క్, సత్తుపల్లి, తల్లాడ మండలం %శ్రీశీ% కనిగిరి హిల్స్ ఎకో టూరిజం, కొత్తగూడెంలో ఎకో పార్కు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించారు. పర్యాటకులను ఆకర్షించేలా ఆధునిక హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో పార్కుల నిర్మాణాన్ని శరవేగంగా చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. పార్కులను అభివృద్ధి చేస్తే టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి జిల్లాకు దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తుంటారని పార్కుల అభివృద్ధితో ఈ ప్రాంత రూపురేఖలు మరింతగా మారుతాయన్నారు. అభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

- ప్రధాన అటవీ సంచాలకులు శ్రీమతి సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యం డి సునీత తో మంత్రి భేటీ
- అడవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక
- అటవీ సంపదను కాపాడుకోవాలని ఆదేశం
- ఉమ్మడి జిల్లాలో 3 పార్కుల అభివృద్ధికి చర్యలు
- అటవీ శాఖ పెండింగ్ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- ఎల్ డబ్ల్యు ఈ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- తక్షణమే రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి
- పోడు భూములలో వెదురు సాగుకు ప్రాధాన్యం
- గిరిజనులకు ఆదాయ వనరులు పెంపు దిశగా అడుగులు



**ఖమ్మం , మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనదైన శైలిలో ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి రూపురేఖలను మారుచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంరక్షణ అభివృద్ధి గిరిజన హరిజన వర్గాల ఆదాయ వనరుల పెంపు దిశగా మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటికే తీవ్రవాద ప్రభావితం ప్రాంతాల నిధుల(ఎల్ డబ్ల్యు నిధులు) నుంచి కోట్లాది రూపాయలతో రహదారుల అభివృద్ధి విస్తరణకు కృషి చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా ఇప్పటికే అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో పలుమార్లు భేటీ రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఎల్ డబ్ల్యు ఈ పేజ్ 1,2,3,లలో కోట్లాది రూపాయల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారు. మిగిలిన పనులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఇప్పటికే లేఖ రాశారు. ఇదే అంశంపై మంగళవారం ప్రధాన అటవీ సంచాలకులు శ్రీమతి సువర్ణ , ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యం డి సునీత తో భేటీ అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అటవీశాఖ పెండింగ్ సమస్యలపై సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అటవీ సంచాలకులు శ్రీమతి సువర్ణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యం డి సునీత తో భేటీ అయ్యారు. ఫారెస్ట్ కు సంబంధించి ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చూడాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వన సంపదను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అడవుల సంరక్షణకు చర్యలు చేపట్టి అడవుల సంరక్షణకు నడుం బిగించాలన్నారు. అడవుల సంరక్షణతోనే మానవజాతి మనవడ సాధ్యమవుతుందని వెల్లడించారు. గత 30 40 ఏళ్ల క్రితం అడవుల సంరక్షణ అభివృద్ధికి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశేష కృషి చేసిందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాధాన్యత లేకుండా పోయిందని నూతనంగా వచ్చిన ప్రధాన అటవీ సంచాలకులు శ్రీమతి సువర్ణ గారు మరియు యం డి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యం డి గా పూర్వవైభవం తీసుకు వచ్చేలా కృషి చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్ రహదారులకు తక్షణమే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. అలాగే పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## ఎల్‌డబ్ల్యుఈ నూతన రహదారులు

మంత్రి తుమ్మల ప్రత్యేకత తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులు కింద పలు రహదారుల అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ఆరు రహదారులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ప్రధాన అటవీ సంచాలకులు శ్రీమతి సువర్ణ , ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యం డి ను కోరారు. వాటిలో కొత్తగూడెం జిల్లా పరిధిలో జూలూరుపాడు మండలంలో పడమటి నర్సాపురం నుంచి అన్నారుపాడు, చుంచుపల్లి మండలంలో పాత అంజనాపురం నుంచి బేతంపూడి వరకు, జూలూరుపాడు సుజాతనగర్ మండలాల్లో కొమ్ముగూడెం నుంచి రాఘవపురం వరకు, లక్ష్మీదేవి పల్లి మండలంలో హేమచంద్రపురం నుంచి జూబ్లీ పురం గుట్ట, టేకులపల్లి మండలంలో వెంకటా తండా నుంచి కుంట్ల రోడ్డు వరకు, దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి మెయిన్ రోడ్డు నుంచి ఆంధ్రప్రదేశ్ బోర్డర్ వరకు రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని కోరారు.

06
FOLLOW: @ANNTELUGU
14-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది

## మతోన్మాదం, ఉగ్రవాదం సమాజ పురోగతికి విఘాతం

- సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు ఉంటుంది
- ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ సాధ్యం
- ప్రతి గ్రామం, వాడలో సీపీఐ వందేళ్ల జెండా ఎగరాలి
- జిల్లా సమితి సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం, మే 13 (మహా ): జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు, కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోనే తాటపల్లి రెసిడెన్సీలో మంగళవారం జరిగిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయాధిపతులు మొదలు బూర్జువా పార్టీలు, మతోన్మాదులు సైతం కమ్యూనిస్టు భావజాల ప్రకటనలు, ప్రసంగాలు చేయని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మతోన్మాదం, ఉగ్రవాదం రెండు సమాజ పురోభివృద్ధికి విఘాతమని, ఈ రేండూ అంతమైతేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సిందూర్ యుద్ధంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలపై గగ్గోలుపెట్టిన కాశాయిముఖా ట్రంప్ సూచనతో యుద్ధం ఆపేస్తే నోరుమీదపరెందుకని ప్రశ్నించారు. దేశ పాలన ట్రంప్ కనుసన్నల్లో నడుస్తోందని ఆరోపించారు. పెహల్గాం యాత్రికుల చావు, ఉగ్రదాడిని ఎన్నికల్లో సీట్లు పెంచుకోవడానికి మాత్రమే మోడీ ఉపయోగించుకున్నాడని, దేశంపై ప్రేమ కాదన్నారు. దోపిడీ వర్గాలు వున్నంతకాలం, సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం




ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల్లో అడుగిడిన సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీలో సీపీఐ వందేళ్ల జెండా ఎగిరే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రెండు నెలల్లో శాఖా, మండల మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మిరియాల రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి




**తల్లాడ, మే-13, మహా:** ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ఎంత మేర ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసింది, ఎంత మేర ధాన్యానికి డబ్బు చెల్లించినది అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల మేరకు చేపట్టాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్ లు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, తల్లాడ ఎంపిడివో కార్యాలయంలో కల్లూరు డివిజన్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యం మేరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం అన్లోడింగ్ వెంటవెంటనే జరిగేలా అవసరం మేర హమాలీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, తరుగు, తాల్ పేరిట రైతుల నుండి కోతలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. రైతుకు నష్టం కల్గిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పౌరసరఫరాల ఆర్ఐ లు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలి



**మణుగూరు, మహా:** ఈ నెల 9వ తారీఖు నుండి 11వ తారీఖు వరకు కొత్తగూడెం ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియంలో నిర్వహించిన అధికారుల క్రికెట్ టోర్నమెంట్– 2025 లో సత్తా చాటి రన్నర్ అప్ గా కొత్తగూడెం రీజియన్ అధికారుల టీమ్ నిలిచింది. ఈ టోర్నమెంట్ లో అధికారులతో కూడిన కార్పొరేట్ టీమ్, కొత్తగూడెం రీజియన్ టీమ్, రామగుండం రీజినల్ టీమ్, బెల్లంపల్లి రీజియన్ టీమ్ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. 11వ తారీఖు జరిగిన ఉత్కంఠ భరిత ఫైనల్ మ్యాచ్ లో బెల్లంపల్లి రీజియన్ జట్టు అయిదు వికెట్ల తేడాతో కొత్తగూడెం రీజియన్ జట్టు పై విజయం సాధించి %ఎతీఙఎంవ్% 2025 కప్ సొంతం చేసుకుంది. కొత్తగూడెం రీజియన్ అధికారుల టీమ్ లో అవినాష్ సారథి గా వ్యవహరించారు. భూక్యా భరత్ కుమార్ సాయిల సురేశ్, బిందు సాగర్, మనోహర్ జట్టు సభ్యులుగా బ్యాటింగ్లోను, బౌలింగ్లోను రాణించారు. విజేతలకు డైరెక్టర్ డి సత్యనారాయణ రావు, జిఎం మనోహర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరారు. సమావేశంలోఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , సర్వే అధికారి సర్వర్ నబీ పాల్గొన్నారు.




# పోలీసుల అదుపులో ఆ నలుగురు

**దమ్మపేట ,మే13 మహా:** పట్టా పాస్ బుక్ లను ఫోర్జరీ సంతకాల తో సృష్టించి ,ఏకంగా బ్యాంకులనే మోసం చేసిన కేసులో ఆ నలుగురు వ్యక్తులను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. దాదాపుగా గత 9 సంవత్సరాల క్రితం సంచలనం గావించిన నకిలీ పట్టా పాస్ పుస్తకాల ఫోర్జరీ కేసును మళ్ళీ విచారణ చేపట్టారు. ఈ విషయంలో ప్రధానంగా భాద్యులైన నిందితులు మందలపల్లి ,ముష్టిబండ , వెంకటాద్రి గూడెం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే విషయమై మంగళవారం మండలంలోని ముష్టిబండ గ్రామంలో ప్రధాన చర్చలు జరుగుతున్నాయి. పదిమంది రైతులు ఒకచోట గుమిగూడితే ఇదే విషయాన్ని చర్చించుకుంటున్నారు.

### చార్జిషీటు లో మొత్తం అరవై ముగ్గురు...?

ఆనాడు సత్తుపల్లి బ్యాంకు లో అక్రమాలకు పాల్పడిన ఘటన కావడంతో అక్కడి పోలీసు స్టేషన్ పరిదిలో చార్జిషీటు నమోదు చేసినట్లు రైతులు కొందరు చర్చించుకుంటున్నారు. ఐతే ఆ చార్జి షీటులో మొత్తం దాదాపుగా అరవై ముగ్గురు వ్యక్తులు పై ఆరోపణలు తో నమోదు ఐనట్లు తెలిసింది. ఈ విషయంలో ఇటీవల కొందరు బాధితులు చార్జిషీటు లో ఉన్న అందరిపై విచారణ ఎందుకు చేపట్టడం లేదంటూ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపైనే న్యాయస్థానం దాదాపుగా 70 పేజీల చార్జి షీటులో ఉన్న అంశాలపై విచారణ జరపాలని కరీంనగర్ పోలీసులకు ఉత్తర్వులు అందజేసినట్లు కొందరు రైతులు ద్వారా తెలుస్తుంది. ఈ క్రమంలోనే ప్రాథమికంగా ప్రధాన నిందితులను మరలా అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

### 'మహా ' కథనంతో బెంబేలు

మండలంలో గత 5 రోజుల క్రితం జరిగిన ఘటన పై 'మహా దినపత్రికలో "తెరపైకి నకిలీ పాస్ బుక్ ల ఫోర్జరీ " పేరుతో మంగళవారం కథనం వెలువడటంతో దళారీలు ఒక్కసారిగా కంగుతిన్నారు. కథనం చదివిన వెంటనే స్తానికంగా ఉన్న దళారీ పెద్దలు కొందరు పోలీసులను అడిగి ,కథనం వాస్తవమేనా...? కాదా...? అంటూ ఒకటికి పది సార్లు ఆరా తీశారు. అంతేగాక మరికొందరైతే ఏకంగా పత్రికా మిత్రులను ఉపయోగించి 'కథనం ఏ ఆధారాలతో వ్రాసారో తెలుసుకోండి అంటూ....' తెలుసుకునేదానికోసం ఆరాటపడ్డారు. కథనం వాస్తవమని తేలడంతో ఏం చేయాలో తెలియక ఉరుకులు పరుగులు తీయడం దళారీ ల వంతుగా అయ్యింది. తన వరకు వస్తే అప్పుడు చూసుకోవచ్చులే అనే ధీమాను పైకి ప్రదర్శిస్తూనే లోలోపల వారి వారి స్థాయి లో ఈ విషయాన్ని కనుమరుగు చేసే ప్రయత్నం కొన సాగిస్తునే ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

### భూమి విస్తీర్ణం తక్కువ - పట్టా పాస్ బుక్ లు ఎక్కువ

మండలంలో ఉన్న మొత్తం వ్యవసాయ ,వ్యవసాయేతర భూ విస్తీర్ణం కన్నా పట్టాదారు పాస్ బుక్ లలో ఎక్కువగా విస్తీర్ణం కనిపిస్తుందని ఇక్కడ పనిచేసిన ప్రతి తహశీల్దార్ కు తెలిసిన విషయమే. ఐనప్పటికీ ఏ ఒక్కరు కూడా ఏది నకిలీ ...? ఏది ఒరిజినల్...? అనే విషయంపై దృష్టి సారించడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం అందిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు మండలంలో అనేకం ఉన్నాయి. ఇందుకు ఉదాహరణ గా అక్రమ వారసత్వాలు , ఎసైన్డ్ పట్టాలు , 1/70 లో అక్రమ పట్టాలు , అసలు భూమి లేని వారికి కూడా పట్టాదారు పాస్ బుక్ లు ఇలా వందల సంఖ్యలో అవినీతి చిట్టాలు ఎన్నో ఉన్నాయి. వీటిపై రెవిన్యూ వ్యవస్థ దృష్టి పెట్టడం లేదంటే దాని అర్థం వసూల్ రాజాలే కదా అంటూ రైతులు వాపోతున్నారు.

### అక్రమార్కుల కు ఉత్కంఠ

అక్రమ మార్గంలో పట్టాదారు పాస్ బుక్ లను మాన్యువల్ గా చేయించుకొని ,వాటి ద్వారా బ్యాంకు లను దర్జాగా మోసం చేసిన అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్న పరిస్థితి లు మండలంలో చోటు చేసుకున్నాయి. మరొక ప్రక్కన అసలు భూములే లేకుండా అక్రమంగా పట్టాలు పొంది ,వాటి ద్వారా రైతుబంధు వంటి సంక్షేమ ఫలాలను అనుభవిస్తున్న ఎఀదరో ఈ ఉత్కంఠ కు గురవుతున్నారు. ఒకరికొకరు కనీసం వారసత్వ బంధం లేకుండా అక్రమ పద్దతిలో వారసత్వ పట్టాలను నకిలీ ఫోర్జరీ సంతకాల ద్వారా పొంది ,వాటి ద్వారా మరలా ధరణిలో కూడా పాస్ బుక్ లు దర్జాగా పొందిభూమిని అనుభవిస్తున్న అక్రమార్కులు వందల సంఖ్యలో మండలంలో దర్జాగా చెలామణిలో ఉన్నారు. అటువంటి అక్రమార్కులను ఈ సారైనా ప్రభుత్వం శిక్షిస్తుందా....? నిరుపేద రైతులకు న్యాయం జరుగుతుందా...? అంటూ సాధారణ రైతులు ఎదురు చూస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం ఏ కాలనీ చెందిన భూక్య లక్ష్మణ్ ప్రవేట్ ఎలక్ట్రిషన్ గా బోడు సబ్ స్టేషన్ లో విధులు నిర్వహించుకుని తిరుగు వచ్చు సమయంలో తన టు వీలర్ బైక్ నెంబర్ టిఎస్ 28k8849 మీద నుంచి సుమారు మూడు గంటల 10 నిమిషాలకు తుమ్మల చిలక గ్రామ సమీపంలో ఆకస్మాత్తుగా పశువులు అడ్డు రావడంతో గుద్దుకొని పడిపోయారు తలకు గాయం కావడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేస్తుండగా ఈరోజు ఉదయం మరణించారు.

## అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకండి

### ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు



**మణుగూరు, మహా:** అసాంఘిక శక్తులకు, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ఏడూళ్ల బయ్యారం సీ ఐ వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం వలస ఆదివాసి గ్రామమైన ఉమేష్ చంద్ర నగర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీ ఐ అక్కడి ఆదివాసీ గిరిజనులతో మాట్లాడారు.అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని , కొత్త వ్యక్తులు గోదావరి దాటి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించవద్దని సూచించారు.ఇక్కడ ప్రశాంత వాతావరణంలో ఆదివాసీలు అభివృద్ధి చెందాలని,విద్యా వైద్యం అందుబాటులో ఉంటాయన్నారు. అనుమానితుల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాసం

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం నిరుద్యోగుల పాలిట వరమ్మని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు మంగళవారం పరువు కార్యక్రమాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు పలు కార్యక్రమాలు పాల్గొని రాజీవ్ వికాసం పై నిరుద్యోగ యువతకు బ్యాంకులలో సివిల్ స్కోర్ తో అవసరం లేదని యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ డిఎస్పి చంద్ర టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ టేకులపల్లి ఎస్సై ఏ రాజేందర్ గుండాల ఎస్ఐ ఎస్.కె.రావుఫ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోదెం వీరయ్య సింగరేణి సీఎండి బలరాం నాయక్ ఐటీడీఏ పిఓ రాహుల్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

# రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, మే 13, మహా:** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మరియు జల్ సంచయ్ జెన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫిడెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన వారి జాబిత రూపొందించాలన్నారు. పరిశీలన పూర్తి అయిన దరఖాస్తులను ట్రైబల్,ఎస్సీ,ఎస్టీ,బిసి మరియు మైనారిటీ కార్పొరేషన్ వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు.రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా లో ఒంటరి మహిళలు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకు అధికారులకు అందించాలన్నారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, దరఖాస్తుదారుల యొక్క సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామం, మండల మరియు మున్సిపల్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులు 50,000 నుండి 5 లక్షల వరకు విడివిడిగా నివేదికలు అందించాలన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా అనంతరం మే 21 నుండి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయు విధంగా ప్రణాళికల రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జెల్ సంచయ్ జెన్ భాగి దారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జె ఎస్ జె బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదట స్థానానికి చెరువులో ఉందని, మొదటి స్థానం పొందిన వారికి రెండు కోట్ల రూపాయల బహుమానం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ఫామ్ పౌండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నామని నిన్న ఒక్కరోజే 230 పామ్ పౌండ్స్ కి మార్కింగ్ చేయడం జరిగిందన్నారు.

# వైద్యం... అదొక ప్రైవేటు రాజ్యం

**వైరా- మహా:** జిల్లాలో వైద్యం అంటేనే అదొక ప్రైవేటు ఇష్టారాజ్యాంగ మారింది. జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు లేబరేటరీలు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.ఒక్కో లేబరేటరీ,స్కానింగ్ సెంటర్లు ఇస్తున్న రిపోర్టులకు పొంతన లేకుండా పోతుందని,వీటిని ఆధారంగా చేసుకుని కొన్ని ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేస్తుండటంతో వైద్యం వికటించి ప్రాణాపాయం తలెత్తున్న పరిస్థితులు అనేక ఉన్నాయని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న పలు సంస్థలు గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోకుండానే కొనసాగిస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో క్లినిక్లు లేబరేటరీలు డెంటల్ ఆసుపత్రులు డయాగ్నస్టిక్ సెంటర్లు ఫిజియోథెరపీ యూనిట్లు ఏర్పాటు చేయాలంటే వివిధ విభాగాల నుంచి అనుమతులు తప్పనిసరి. వీటిని ఏర్పాటు చేసే భవనాలకు మునిసిపల్/ పంచాయతీ అనుమతులు, అగ్నిమాపక శాఖ,ఐఎంఏ సభ్యత్వం,వైద్యులు,పారామెడికల్ సిబ్బంది,వైద్య పరీక్షలు సామాగ్రి వివరాలు,కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతి,స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు,ఫార్మసీ సిబ్బంది,ఆడిట్ నివేదిక ఇలా అన్ని రకాల అనుమతులతో రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలి.కానీ కొంతమంది నిర్వాహకులు మాత్రం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ను సైతం తుంగలో తొక్కి,కొన్ని అనుమతులను మాత్రమే తీసుకొని తమకున్న ఆర్థిక,అంగ బలంతో ప్రజల ప్రాణాలతో చెలకాటమాడుతున్నారు. జిల్లా కేంద్రానికి సుమారు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైరా మండలంలో నెలకొల్పిన కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వం నిబంధనలన్నింటిని బేఖాతరు చేస్తూ యదేచ్ఛగా పరిమితికి మించి ఆపరేషన్లు చేస్తున్నారని,కొన్ని ఆసుపత్రులకు పార్కింగ్ ప్లేస్ కూడా సరిగ్గా లేదని, మరికొన్ని హాస్పిటల్స్ లో రిజిస్ట్రేషన్ లోనే డాక్టర్ పేర్లు ఉంటాయని,వైద్యం మాత్రం మరొకరు చేస్తారని, మెడికల్ షాపులు,ల్యాబ్లు కూడా వేరే వాళ్ళ సర్టిఫికెట్ల తోటి వైద్యులే నడిపిస్తూ ఉంటారని,హాస్పిటల్స్,వైద్యుల రెన్యువల్స్ కూడా సరిగా లేవని,ఫైర్ సేఫ్టీ ఊసే ఉండదని, పొల్యూషన్ బోర్డు అనుమతులు కూడా పూర్తిస్థాయిలో లేకపోయినా జిల్లా అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### తప్పుని తప్పు అంటే తప్పుడు పిటిషన్లు


గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్టు ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాలపై వస్తున్న వరుస కథనాలతో ఉలిక్కిపడిన కొందరు ప్రైవేటు హాస్పిటల్ యజమానులు ప్రతిరోజు వార్తలు ప్రచురించి తమని బెదిరిస్తున్నారు అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటూ,వార్తలు ప్రచురించే వ్యక్తి ఎవరో కూడా కనీసం తెలుసుకోకుండా,ముఖ, మాట పరిచయం కూడా లేని వ్యక్తిపై తమకున్న ఆర్థిక,అంగ బలంతో అసత్య ఆరోపణలతో బెదిరింపు అనే పదానికి కొత్త అర్థం చెబుతున్నారని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రమాలకు పాల్పడకుండా ప్రజలకు వైద్యం అందించినప్పుడు పేరు ప్రచురించని వార్తలకు అంతలా భయపడాల్సిన అవసరం వెనక ఉన్న అంతర్వేమిటిని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

### జిల్లా అధికారి దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బాధితురాలు

గత కొంతకాలం క్రితం వైరాలని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్తే వైద్యుల నిర్వాకంతో 35 సంవత్సరాలకే తన పని కూడా తాను చేసుకోలేక నిర్జీవంగా మారానని,ఇటీవల కాలంలో ఓ దినపత్రికలో వస్తున్న వరుస కథనాలతో తన సమస్యను కూడా జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వచ్చానని తెలిపింది.

### అధికారులారా స్పందించండి

**ప్రభుత్వ నిబంధనలు బేకాతరు చేస్తూ కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులు వేలల్లో ఆపరేషన్ చేస్తున్నామని బహిరంగ ప్రకటనలు ఇస్తుంటే, అసలు ఆ ఆసుపత్రులు అన్ని ఆపరేషన్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడే చేశారా? అన్ని నిబంధనలు పాటిస్తున్నారా? అన్ని ఆపరేషన్లు ఏ డాక్టర్లు చేశారు?ఎవరికి చేశారు? రోజుకి ఎన్ని చేశారు? అన్ని ఆపరేషన్లు చేయాలంటే ఆసుపత్రిలో ఎన్ని బెడ్స్ కి పర్మిషన్ ఉండాలి? ఎన్ని ఉన్నాయి అనే విషయాలపై దృష్టి సారించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.**




Sale 1M+
Subscribers
Channels
HOT SALE
LIMITED OFFER
Contact us
9866009866
RECOMMENDED